# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ

# ఉద్యోగుల, పెన్షన్ దారుల హెల్త్ కార్డులు

## సందేహాలు - సమాధానాలు

ప్రిపేర్డ్ బై: - షేక్ ఖాజారహంతుల్లా

యం.వీరాంజనేయులు APTF కురిచేడు మండల శాఖ

(www.ehf.gov.in సౌజన్యంతో)

**Follow <Space> KHAJA456 TO 53000 TATA, AIRTEL, RELIANC, and DOCOMA users only**

## అర్హత

### 1. ఇ.హెచ్.యఫ్. అంటే ఏమిటి ?

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు వారి పై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ వద్ద ఎన్‌రోల్‌మెంట్ అయిన నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా నగదు రహిత వైద్య సేవలు,శస్త్ర చికిత్సలు అందించేందుకు ఉద్దేశించబడిన పథకంఉద్యోగుల ఆరోగ్యసంరక్షణ నిధి ప్రస్తుతం ఎ.పి.ఐ.ఎం.ఎ. నిబంధనలు1972 ప్రకారంప్రస్తుతం అమలులోఉన్నవైద్య ఖర్చుల తిరిగిచెల్లింపు(మెడికల్ రి-ఇంబర్స్‌మెంట్)విధానానికి బదులుగా ఈపథకం పనిచేస్తుంది.

### 2.అర్హులు ఎవరు ?

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగల, పెన్షనర్లు వారి పై ఆధారపడిన కుటుంబ సభ్యులఅందరికీ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ నిధి నగదు రహిత వైద్యం అందిస్తుంది. ఈ పథకం ప్రయోజనం పొందిన వారికి ఎ.పి.ఐ.ఎం ద్వారా అందే ప్రయోజనాలు నిలిచిపోతాయి క్రింది పెర్కొన్న విభాగాలకు చెందిన వారు లబ్ధిదారులు

1. **ప్రస్తుతం పని చేస్తున్న**
   - ఎ. క్రమబద్ధీకరించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అందరు
   - బి. స్థానిక సంస్థలలో ప్రావిన్షలైజెడ్
2. **విశ్రాంత (రిటైర్డ్) ఉద్యోగులు**
   - ఎ. సర్వీసు పెన్షన్‌దారులు
   - బి. కుటుంబ పెన్షన్ పొందుతున్నవారు (వీరి పై ఆధారపడినవారికి వర్తించదు)
   - సి. తిరిగి ఉద్యోగం పొందిన సర్వీసు పెన్షన్‌దారులు
3. **క్రింద పేర్కొన్న వారు కుటుంబాన్ని ఏర్పరుస్తారు**
   - ఎ. తల్లిదండ్రులు (ఉద్యోగిని దత్తత తీసుకున్న తల్లిదండ్రులు గాని, కన్న తల్లి తండ్రులు గానీ, ఎవరో ఒకరు)
   - బి. పురుష ఉద్యోగ/ పెన్షనరు విషయంలో చట్టబద్దంగా వివాహం చేసుకున్న భార్య పై ఆధారపడిన తల్లిదండ్రులు.
   - సి. మహిళా ఉద్యోగి లేదా సర్వీసు పెన్షనర్ విషయంలో భర్త అతని పై ఆధారపడిన తల్లిదండ్రులు
   - డి. పూర్తిస్థాయిలో ఆధారపడిన చట్టబద్ధమయిన పిల్లలు (సవతి పిల్లలు, దత్తత పిల్లలతో సహా)
4. **ఆధారపడటం అంటే కింద అర్థం కలిగి ఉంది**

ఎ. తల్లిదండ్రుల విషయంలో ఉద్యోగి పై పోషణ ఆధారపడిన వారు

బి. నిరుద్యోగ కుమార్తెల విషయంలో, అవివాహితులు, వైధవ్యం పొందినవారు, విడాకులు పొందినవారు, భర్త చే త్యజించబడినవారు

APTF KURICHEDU